క్లుప్తంగా

కొండలమ్మకు ఆషాఢ సారె సమర్పణ

గుడ్లవల్లేరు: వేమవరం శ్రీ కొండలమ్మ ఆలయానికి విచ్చేసిన మహిళా భక్తులు అమ్మవారికి ఆషాఢ సారెను సమర్పించారు. శనివారం ఉయ్యూరు, గుడివాడ, విజయవాడ నుంచి విచ్చేసిన మహిళా భక్తులు అమ్మవారికి సంప్రదాయ పద్ధతిలో సారెను అందించారు. అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శేషం గోపి, ఈడ సురేష్, ధర్మకర్తలు పాల్గొన్నారు.

అమ్మవారికి ఆషాఢ సారె

పామర్రు: సమరసత సేవా సంస్థ ఆధ్వర్యంలో శనివా రం విజయవాడ ఇంద్రకీలాద్రి కనకదుర్గ గుడికి ఆషా ఢ సారెను తీసుకువెళ్లారు. సమరసత సంస్థ ఆధ్వర్యంలో 58 మంది మహిళలు స్థానిక అరండల్‌పేట రామాలయం వద్ద నుంచి విజయవాడలోని అమ్మవారికి సారెను తీసుకెళ్లారు. కార్యక్రమంలో పామర్రు మండల శాఖ మహిళా విభాగ్ అధ్యక్షులు వంకా భవాని, సమరసత ప్రతినిధులు జోగి సావిత్రమ్మ, మేరుగు శోభాకుమారి, పీఎంఎస్ ప్రసా, వైఎస్ఎన్ ప్రసాద్, పామర్తి పద్మ, వీరంకి పాప, కోటి లక్ష్మి పాల్గొన్నారు.

సీపీఐ నేత సంగీతరావు మృతి

మొవ్వ: పామర్రు నియోజకవర్గ కార్యదర్శి, ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షుడు దగాని సంగీతరావు శుక్రవారం అర్ధరాత్రి విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో కన్నుమూశారు. శుక్రవారం మొవ్వ మండలం కాజ విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద జరిగిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో అస్వస్థతకు లోనయ్యారు. విజయవాడకు తరలించగా చికిత్స పొందుతూ గుండె పోటుతో మృతి చెందారు. 2014లో నియోజకవర్గ శాసన సభ్యులుగా సీపీఐ తరఫున పోటీచేసి ఓడిపోయారు. శనివారం మొవ్వ మండలం కాజ గ్రామంలోని ఎంఎంపల్లిలోని స్వగృహంలోసంగీతరావు మృతి దేహాన్ని చూసేందుకు పార్టీల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

డెంగీ నివారణకు చర్యలు తీసుకోవాలి

పామర్రు(తోట్లవల్లూరు): డెంగీ నివారణ చర్యలు ప్రతి ఒక్కరూ పాటించాలని తోట్లవల్లూరు పీహెచ్‌సీ వైద్యులు టీ సాయిప్రసన్న అన్నారు. డెంగీ నివారణ మాసోత్సవాల్లో భాగంగా శనివారం గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నీరు ఎక్కువ రోజులు నిల్వ లేకుండా చూసుకోవాలని అన్నారు. వైద్యులు ఎస్ మాధవి, సబ్‌యూనిట్ ఆఫీసర్ జీవీవీ శ్రీనివాస్, సీహెచ్‌వో డి.కోటేశ్వరమ్మ, ఎంపీహెచ్‌ఈవోలు ఎం మాణిక్యం, పీ శ్రీధర్, కెపద్మావతి, పీహెచ్ఎన్‌కె. అనిల్‌కుమార్, హెచ్ఎస్ ఎం.రోహిణి, హెచ్‌వీలు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్, ఆశాలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల చేయూత

పమిడిముక్కల: మండలంలోని తాడంకి జెడ్పీ పాఠశాల 1994–95 బ్యాచ్ పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆర్థిక చేయూత అందించారు. తమతో పాటు చదువుకున్న గురజాడ గ్రామానికి చెందిన నారాయణ ఇటీవల చెట్టుపై నుంచి పడి ప్రమాదానికి గురయ్యాడు. బాధిత కుటుంబాన్ని శనివారం పూర్వ విద్యార్థులు పరామర్శించారు. స్నేహితుడి ఆర్థిక అవసరాలకు రూ.70 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. అనంతరం తాడంకి జెడ్పీ పాఠశాలలో ఈ విద్యాసంవత్సరం పది ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ చాటిన ఈడే శ్యామలరేఖకు రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని అందజేశారు. వీరిని సర్పంచ్ జంపాన ధనలక్ష్మి అభినందించారు. కార్యక్రమంలో నరేంద్ర, వీరాస్వామి, శివకుమార్, పోతులూరు, లక్ష్మణ్, గోవిందమ్మ పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

మండవల్లి : అతి తక్కువ ప్రీమియంతో పీఎం సురక్ష బీమా యోజన, పీఎం జీవన జ్యోతి బీమా యోజన పథకాలను కేంద్రం కొనసాగిస్తున్నా అవగాహన లేక వినియోగించుకోలేక పోతున్నారని ఇండియన్ బ్యాంక్ మండవల్లి శాఖ మేనేజర్ బొంతు దుర్గారావు అన్నారు. మండవల్లికి చెందిన సురవరపు త్రినాథ్ (54) ఇటీవల పథకంలో చేరి మృతి చెందడంతో నామినీగా ఉన్న అతని భార్యకు రూ.2 లక్షల చెక్‌ను సర్పంచి మెండా ఝాన్సి చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఐక్య వేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావు అధ్యక్షతన పీఎం ఇన్సూరెన్స్ పథకాలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. మెండా సురేష్, గుడివాడ జ్యోతి, విజయదుర్గ పాల్గొన్నారు.

సురక్షిత తాగునీరే లక్ష్యం

గుడివాడ టౌన్(నందివాడ): గుడివాడ నియోజకవర్గం లోని ప్రతి గ్రామానికి సురక్షితమైన తాగునీరు సరఫరా చెయ్యాలనేదే ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) లక్ష్యమని పలువురు వక్తలు పేర్కొన్నారు. శనివారం నందివాడ శివారు శ్రీనివాసపురంలో ఇంటింటికి కుళాయి కార్యక్రమానికి ఎంపీపీ పెయ్యల ఆదాం, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్ భూమిపూజ చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు ఎ.వెంకటేశ్వరరావు, రూపేష్, మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కొండపల్లి కుమార్‌రెడ్డి, సర్పంచ్ సరెళ్ల రత్నకుమారి, సరెళ్ల నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతానికి వ్యక్తి మృతి

కైకలూరు(కలిదిండి) : విద్యుదాఘాతానికి గురై ఒక వ్యక్తి శనివారం మృతి చెందాడు. కలిదిండి పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. కలిదిండి మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన కరేటి వెంకన్న తన సొంత రొయ్యల చెరువు వద్ద పశువులకు గడ్డి కోస్తున్నాడు. అడుగున ఉన్న విద్యుత్ తీగలు కత్తికి తగలి విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టంకు పంపించారు.

ప్రజలకు మరింత చేరువలో సేవలు

- ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు
- ఉత్సాహంగా జగనన్న సురక్ష కార్యక్రమం
- గుడివాడ, పామర్రు, కైకలూరు నియోజకవర్గాల్లో సర్టిఫికెట్ల పంపిణీ


యాకమూరులో సర్టిఫికెట్ అందిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్


అయ్యవారిరుద్రవరంలో ధ్రువపత్రాలు అందిస్తున్న ఎమ్మెల్సీ జయమంగళ, ఎమ్మెల్యే డీఎన్నార్

పామర్రు(తోట్లవల్లూరు): ప్రజలకు మరింత చేరువలో ప్రభుత్వ సేవలను అందించాలనే లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. తోట్లవల్లూరు యాకమూరు సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ సేవలను నేరుగా పారదర్శకంగా అందించేందుకు ఈ కార్యక్రమంచేపట్టారన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు. పామర్రు మండలంలోని అడ్డాడ గ్రామ సచివాలయంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ పలువురికి సర్టిఫికెట్లను అందజేశారు. ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్, జెడ్పీటీసీ కె. స్వరూప రాణి, వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, ఏ రమాదేవి, సర్పంచ్ పామర్తి త్రినేత్రి ఎంపీటీసీలు కె.నాగ మల్లీశ్వరరావు, తలరి మహేష్ , జగనన్న సురక్ష ప్రత్యేకాధికారి మురళీ కిషోర్, తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి, ఎంపీడీవో వై.రామకృష్ణ, స్థానికులు గుర్విందపల్లి ప్రదీప్, కలపాల నాగరాజు, పి.వెంకట్, చింతల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

దేశానికే దిక్సూచి జగనన్న పథకాలు

● కైకలూరు/మండవల్లి/ముదినేపల్లి రూరల్ : దేశ వ్యాప్తంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందరికీ దిక్సూచిగా మారుతున్నాయని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), అన్నారు. కై కలూరు నియోజకవర్గంలో కొట్టాడ, కాళ్ళపాలెం, పెదగొన్నూరు, అయ్యవారిరుద్రవరం గ్రామాల్లో జగనన్న సురక్ష క్యాంపులను శనివారం ప్రారంభించారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ నెల రోజులు పాటు జరిగే ఈ కార్యక్రమాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో దిగ్విజయం చేయాలన్నారు. అనంతరం లబ్ధిదారులకు పత్రాలను పంపిణీ చేశారు. క్యాంపుల వద్ద ఉచిత వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు. సచివాలయాల సమీపంలో మొక్కలు నాటారు. ఎంపీపీలు అడవి కృష్ణ, చందన ఉమామహేశ్వరరావు, పెద్దిరెడ్డి శ్రీరామదుర్గాప్రసాద్, రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ కురేళ్ళ బేబీ, ఈడే వెంకటేశ్వరమ్మ, రాష్ట్ర క్షత్రియ, హౌసింగ్ కార్పొరేషన్ల డైరెక్టర్లు నంబూరి శ్రీదేవి, గంటా సంధ్య, ఏలూరు జిల్లా వైఎస్సార్‌సీపీ సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు కొల్లాటి పద్మావతి, తాడంకి శిరీషా, బోనం శేషగిరి, ఎంపీటీసీ సిద్ధాబత్తుల సువర్ణమ్మ, పేటేటి రామకృష్ణ, తుమ్మచర్ల ఏసుబాబు, చిన్ని కృష్ణయాదవ్, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షులు భట్రాజు శివాజీ, గోట్రూ ఏసుబాబు, తహసీల్దార్లు బి.మురళీకృష్ణ,వంశీ, రాజ్‌కుమార్, కె.శ్రీనివాస్, ఎంపీడీవోలు రాంబాబు, మల్లేశ్వరి, వెంకటరమణ, సీడీపీవో ఆనంద్, పీహెచ్‌సీల వైద్యులు, పీఏసీఎస్ అధ్యక్షులు, నాయకులు చేబోయిన వీర్రాజు, ఈడే వెంకటేశ్వరరావు, బలరామరాజు, అధికారులు, వైఎస్సార్‌సీపీనాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

● గుడ్లవల్లేరు: జగనన్న సురక్ష పథకంతో ప్రజలకు మేలు చేకూరుతుందని గుడివాడ ఆర్డీఓ పద్మావతి అన్నారు. జగనన్న సురక్ష సభను శనివారం గుడ్లవల్లేరు గ్రామ సచివాలయ ఆవరణలో నిర్వహించారు. సుమారు 244 మందికి వివిధ రకాల ధ్రువపత్రాలను అందజేశామని అధికారులు తెలిపారు. ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ పాలేటి చంటి, ఎంపీడీఓ డి.శ్రీనివాస్, తహసీల్దార్ అబ్దుల్ రెహ్మాన్ మస్తానా, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శాయన రవి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు నాగ, ఈఓపీఆర్డీ వి.దిలీప్ కుమార్, డీటీ బి.కనకదుర్గ, కార్యదర్శి నరసింహారావు, సర్పంచులు, ఎంపీటీసీలు, వలంటీర్లు పాల్గొన్నారు.

● గుడివాడరూరల్: ప్రజలకు సేవలు అందించేందుకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని గుడివాడ ఆర్డీవో పి.పద్మావతి అన్నారు. లింగవరం గ్రామంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఎంపీపీ గద్దే పుష్పరాణి, జెడ్పీటీసీ గోళ్ల రామకృష్ణ, మట్టా జాన్‌విక్టర్, తహసీల్దార్ కె.ఆంజనేయులు, ఎంపీడీవో వెంకటరమణ, ఈవోపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావు, మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ నాగబాబు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కళ్లేపల్లి శంకరరావు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

● గుడివాడ టౌన్: స్థానిక 23వ వార్డు సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ ప్రారంభించారు. సమావేశంలో 175 ధ్రువపత్రాలను అందజేశారు. టీపీఓ పి.నాగేంద్రప్రసాద్, డీటీ రెవెన్యూ సుబ్రహ్మణ్యం, మాజీ కౌన్సిలర్ వీరిశెట్టి నరసింహరావు, వైఎస్సార్ సీపీ నాయకులు ఎంవీ నారాయణరెడ్డి, జెడ్ రఘు, పొదిలి సత్యన్నారాయణ, కృష్ణమోహన్, సచివాలయ ఉద్యోగులు, ఇతర అధికారులు పాల్గొన్నారు. స్థానిక నాగవరప్పాడు 1వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ టీవీ రంగారావు ప్రారంభించారు. వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, నాయకులు లబ్ధిదారులకు 482 ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. మున్సిపల్ ఇంజినీర్ ప్రవీణ్‌కుమార్, సచివాలయ అడ్మిన్ దుర్గారావు, మున్సిపల్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

● గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆర్డీఓ పి.పద్మావతి ప్రారంభించారు. పలువురు లబ్ధిదారులకు ఉచితంగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. తహసీల్దార్ భవన్నారాయణ, మండల ప్రత్యేక అధికారి బి.వెంకట్రావు, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కోటేశ్వరరావు, ఈఓపీఆర్డీ జి.శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు దుక్కిపాటి శశిభూషణ్, సచివాలయాల కన్వీనర్ దేశిరెడ్డి రామ్మోహనరెడ్డి, ఎంపీపీ పెయ్యల ఆదాం, సర్పంచ్ సరెళ్ల రత్నకుమారి, మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ తోట నాగరాజు, సహకార సంఘం చైర్మన్ రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● మొవ్వ: స్థానిక సచివాలయం–2లో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమానికి పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మొవ్వ సచివాలయం–2లో జగనన్న సురక్ష ద్వారా 449 అప్లికేషన్లు స్వీకరించినట్లు వెల్లడించారు. జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, ఎంపీడీవో జి.సుధాప్రవీణ్, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయ ప్రసాద్, డీడీవో నాంచారయ్య, గ్రామవార్డు సచివాలయాలకన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, తాతినేని లక్ష్మీకాంత్ పాల్గొన్నారు.

● పమిడిముక్కల: స్థానిక సచివాలయంలో శనివారం జగనన్న సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ మాట్లాడుతూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కార్యక్రమం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. అనంతరం లబ్ధిదారులకు ధ్రువపత్రాలు అందజేశారు. మండల ప్రత్యేక అధికారి సువర్ణ, ఎంపీడీఓ సుధా ప్రవీణ్, తహసీల్దార్ డెక్కా రాజ్యలక్ష్మి, ఎంపీపీ కాసాని వేద సుప్రజ, వైస్ ఎంపీపీలు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, ఎంపీటీసీ గుర్విందపల్లి వంశీ, సర్పంచ్ ఎం.సునీత, మాజీ ఎంపీపీ శాంతి వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్, నియోజకవర్గ బూత్ కన్వీనర్ మారపాక మహేష్, సచివాలయాల కన్వీనర్ పరసా జగన్, పార్టీ నాయకులు పాతూరి చంద్రపాల్, బొల్లా రాంబాబు, తిరుమలరావు తదితరులు పాల్గొన్నారు.

● యలమర్రు(పెదపారుపూడి): మండలంలోని యలమర్రు సచివాలయం వద్ద ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. జగనన్న క్యాంపు మండల ప్రత్యేకాధికారి దివాకర్, ఎంపీపీ గోగం సురేష్, వైస్ఎంపీపీ వెలగల పద్మ, ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి, తహసీల్దార్ వి.నాగభూషణం, మండల సచివాలయాల కన్వీనర్ జాజుల చిన్నారి, స్థానిక సచివాలయ కన్వీనర్ ఎస్.శ్యామల, పామర్రు మార్కెట్ యార్డు డైరక్టర్ గోళ్ళ వెంకటేశ్వరరావు, స్థానిక పీఏసీఎస్ అధ్యక్షుడు మూల్పూరి నరేంద్ర, వైఎస్సార్ సీపీ నేతలు కంభం డేవిడ్, కాటూరి అశోక్, తుమ్మల కోటేశ్వరరావు, పుణకొల్లు శివరామ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యులు ప్రత్యక్ష దైవాలు

ఘనంగా డాక్టర్స్ డే


కొట్టాడలో వైద్యులను సన్మానిస్తున్న దృశ్యం

గుడ్లవల్లేరు: రోగుల పాలిట వైద్యులు ప్రత్యక్ష దైవాలుగా నిలుస్తారని లయన్స్ అధ్యక్షుడు శింగంశెట్టి ఆదినారాయణ అన్నారు. డాక్టర్స్ డేను పురస్కరించుకుని శనివారం గుడ్లవల్లేరులో ప్రైవేట్ వైద్యులు ఉప్పలపాటి వేణుగోపాలరావు, జయశ్రీ, దుక్కిపాటి మోహనరావును లయన్స్ ప్రతినిధులు సన్మానించారు. లయన్స్ ప్రతినిధులు వై.పి.సి.ప్రసాద్, నాగేశ్వరరావు, చలసాని శ్రీధర్, జంగం మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

● పామర్రు: సమాజానికి ప్రాణదాతలైన వైద్యులను ప్రతి ఒక్కరూ గౌరవించాలని పద్మశ్రీ ఘంటసాల–బాలు స్మారక సంగీత కళాపీఠం అధ్యక్షుడు కాటూరి వెంకట మురళీకృష్ణ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా స్థానిక తమ్మా వినోద్‌రెడ్డి శృతి వైద్యశాలలో గ్రామ పరిసరప్రాంతాల్లో ప్రముఖ వైద్యులను శనివారం ఘనంగా సన్మానించారు. ప్రముఖ వైద్యులైన పీ సుధారాణి, సురేష్, డాక్టర్ అనూప్, దీవి చిన్మయి, కృష్ణదొర తదితర వైద్యులను పుష్పమాలలతో శాలువాలను కప్పి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో దగ్గుమిల్లి, హరికృష్ణ, నందిపాటి హేమంత్‌రెడ్డి, బి.స్వర్ణలత, కె.శేఖర్, కె.సాల్మన్ రాజు, బి.రామకృష్ణారెడ్డి, శర్మ, తదితరులు పాల్గొన్నారు.

● గుడివాడ టౌన్: డాక్టర్స్ డే పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. లయన్స్‌క్లబ్ గుడివాడ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రముఖ వైద్యులను సత్కరించారు. ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ పాలడుగు వెంకట్రావు, డాక్టర్ సోమూరి వెంకట్రావు, డాక్టర్ పి.శివరామకృష్ణ, డాక్టర్ బండారు అనిత, డాక్టర్ మన్నెం భవానీశంకర్, డాక్టర్ వల్లూరుపల్లి సుబ్రహ్మణ్యేశ్వరరావు, ఇతర వైద్యులను సత్కరించారు. గుడివాడ వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డాక్టర్‌లు గోర్జి సత్యన్నారాయణ, జి.స్వర్ణకుమారి, జి.పృథ్వి, జి.రమాసత్యదివ్య, ఎం లక్ష్మి, కె.నాగరాజులను సత్కరించారు. తారక రామా వాకర్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్‌లు ఎ.చైతన్యకుమార్, పి.లిఖిత, కృష్ణాజిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ ఎంఎస్ఏ దివాకర్ తదితరులను సత్కరించారు.

● కైకలూరు : వైద్యులు దేవుళ్లతో సమానమని ఎంపీపీ అడవి కృష్ణ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా కొల్లేటి కోట పీహెచ్‌సీ డాక్టర్ శంకర్, కిరణ్‌లను కొట్టాడలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో శనివారం ఘనంగాసన్మానించారు.ఎంపీపీ మాట్లాడుతూ కరోనా సమయంలో ఎంతో మంది ప్రాణాలను కాపాడారన్నారు. జెడ్పీటీసీ కూరెళ్ల బేబీ, మండల పార్టీ అధ్యక్షుడు భట్రాజు శివాజీ, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, సర్పంచి కొల్లాటి పద్మావతి, ఎంపీటీసీ సిద్ధాబత్తుల సువర్ణమ్మ, తహసీల్దార్ మురళీకృష్ణ, కొల్లాటి శ్రీను, పంచాయతీ కార్యదర్శి లక్ష్మీనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

హనుమాన్ చాలీసా పారాయణ

గుడివాడ టౌన్: స్థానిక శ్రీ ద్వారకా సాయి సేవా సమితి 32వ వార్షిక గురు పౌర్ణమి మహోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం హనుమాన్ చాలీసా నిర్వహించారు. స్థానిక నాగన్న సత్రంలో బాబా వారికి అర్చన, అభిషేకాలు అనంతరం విజయదుర్గ కోలాట సమాజం ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షుడు దండమూడి సీతారామస్వామి, కార్యదర్శి నారాయణ మూర్తి, కె.రమాదేవి, లక్ష్మి, సభ్యులు మరీదు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవలో భాగస్వాములు కావాలి

పామర్రు: సమాజ సేవలలో సేవా సంస్థలు కీలక పాత్ర పోషించాలని పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అన్నారు. స్థానిక అంకమ్మ తల్లి దేవాలయం ఆవరణలో మానవత సేవా సంస్థ పామర్రు మండల శాఖ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో శనివారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ సమాజ సేవలలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని అప్పుడే మంచి సమాజం నిర్మితమవుతుందని అన్నారు. మానవత కృష్ణాజిల్లా అధ్యక్షుడు మారుబోయిన కోటేశ్వరరావు నూతన కార్యవర్గసభ్యులతో ప్రమాణం చేయించారు. మానవత రిజియన్ చైర్మన్ పీఎంఎస్ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో పామర్రు లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షులు బీవీ అప్పారావు, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ చిన్నం ఆదినారాయణ, మానవత ప్రెసిడెంట్ ఐవీఎస్ మనోహరరావు, కార్యదర్శి పామర్తి వెంకట నారాయణ, వైస్‌చైర్మన్ బొమ్మారెడ్డి కోటిరెడ్డి, కార్యవర్గం ప్రతినిధులు ఎన్ త్రివిక్రమరావు, దొడ్డపనేనివిజయలక్ష్మి, కొల్లా శ్రీనివాసరావు, దాసరి వెంకటరత్నం, వైఎస్ఎన్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

వివాహిత ఆత్మహత్య

కైకలూరు : యువకుడు మోసం చేయడంతో మనస్తాపం చెందిన వివాహిత ఉరి వేసుకుని మృతి చెందిన ఘటన కైకలూరు బ్రహ్మంగారి దేవాలయ సమీపంలో శనివారం జరిగింది. టౌన్ పోలీసులు తెలిపిన కథనం మేరకు.. దానిగూడెంకు చెందిన పుట్టి సౌందర్య (32)కు పదేళ్ల క్రితం వివాహమైంది. అమెకు ఒక కుమారుడు ఉన్నాడు. భార్యాభర్తల మధ్య విభేదాలు రావడంతో విడాకులు తీసుకుంది. కైకలూరులో ఓ పెట్రోలు బంకులో పనిచేస్తూ కుమారుడితో నివసిస్తోంది. ఈ క్రమంలో లోకుమూడి గ్రామానికి చెందిన అవివాహితుడు ఆగోళ్ల జాన్సన్‌తో సహజీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో జాన్సన్‌కు తల్లిదండ్రులు పెళ్లి సంబంధాలు చూశారు. విషయం తెలుసుకున్న సౌందర్య తనను పెళ్లి చేసుకోవాలని జాన్సన్‌ను అడిగింది. దీనికి అతను నిరాకరించడంతో ఈ విషయాన్ని తల్లి వద్ద చెప్పి మనోవేదనతో ఉరి వేసుకుని సౌందర్య మరణించింది. తల్లి దున్నా సువార్త ఫిర్యాదుతో టౌన్ ఎస్ఐ జ్యోతిబస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

డ్రాప్‌అవుట్స్‌పై సర్వే

మండవల్లి : మండలంలోని లింగాల కాంప్లెక్స్ పరిధిలోని గన్నవరం గ్రామంలో స్కూల్ డ్రాప్‌అవుట్స్‌పై సీఆర్పీ టి.సుబ్రహ్మణ్యం ఆరా తీశారు. పాఠశాల మానివేసిన పిల్లల ఇంటికి వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వం విద్యాభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి పాఠశాలల్లో అనేక సౌకర్యాలు, నాణ్యమైన విద్య అందిస్తోందని, పిల్లలను పాఠశాలలకు పంపి వారిని విద్యావంతులను చేయాలని కోరారు.

పశువుల చావిడి దగ్ధం

మొవ్వ: స్థానిక అంబేడ్కర్ నగర్‌లో పశువుల చావిడి (రేకుల షెడ్డు) శనివారం జరిగిన అగ్ని ప్రమాదంలో అగ్నికి ఆహుతైంది. మొవ్వ ఫైర్ అధికారి వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల మేరకు అంబేడ్కర్ నగర్‌కు చెందిన కంచర్ల మహాలక్ష్మి పశువుల పాకలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ప్రమాదం సంభవించింది. రూ.50 వేలు ఆస్తినష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ ప్రమాదంలో పశువులకు ఏ విధమైన నష్టం వాటిల్లలేదని తెలిపారు.

గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి



మండవల్లి : మండవల్లి పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న పడమటి రామకృష్ణ గుండెపోటుతో మృతి చెందారు. మండవల్లి పోలీస్ స్టేషన్‌లో రామకృష్ణ 15 నెలలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన విధి నిర్వహణలో భాగంగా మచిలీపట్నం వెళ్లగా శుక్రవారం ఆయన గుండెపోటుకు గురయ్యారు. స్థానిక ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. రామకృష్ణ ఆకస్మిక మృతితో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. పోలీసు సిబ్బంది, తదితరులు నివాళులర్పించారు.